రైతు బజారుల్లో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజారుల్లో కూరగాయల ధరలు.. టమాట రూ.21, వంకాయ 45, బెండ 60, పచ్చి మిర్చి 45, కాకర 65, బీర 55, క్యాబేజి 17, ఫ్రెంచిబీన్స్ 45, క్యారెట్ 40, దొండ 55-60, చిక్కుడు 23-75, గోకర 60, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలు 23, దోస 28, సొర 17, ఉల్లిగడ్డ 22, చామగడ్డ 47. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

నేడు దత్తాత్రేయ జయంతి వేడుకలు

చైతన్యపురి: దక్షిణ షిరిడీగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో మంగళవారం శ్రీదత్తాత్రేయ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. ఉదయం ఆరు గంటలకు సాయిబాబాకు 108 కలశలతో కృష్ణ, తుంగభద్ర పవిత్ర నది జలములు, ఆవుపాలతో మంగళస్నానం, 6.50 గంటలకు 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్ప అలంకరణ మహోత్సవం, 8.30 గంటలకు శ్రీసాయి సత్యవ్రతములు, అనంతరం ఓం సాయి శ్రీసాయి జయజయసాయి నామ ఏకాహం, శ్రీచండీ సహిత ఆయుష్య ధన్వంతరి హోమం ఉంటుందన్నారు. బుధవారం సాయంత్రం శ్రీదత్తసాయిబాబా విశేష పల్లకి ఊరేగింపు మహోత్సవం నిర్వహించటం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీధర్‌గుప్తా


ఎన్నిక పత్రాన్ని అందిస్తున్న సంఘం నాయకులు

హయత్‌నగర్: హయత్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మహాసభ నూతన అధ్యక్షుడిగా అగ్గి శ్రీధర్ గుప్తా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్య వైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌గుప్తా మాట్లాడుతూ.. పేద వైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, వెనుకబడిన వారికి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకంటి కిరణ్ కుమార్‌గుప్త, కొత్త రవి, తడకమల్ల విజయ్‌కుమార్, ముచ్చర్ల మురళీధర్, అమరవాది బాలకృష్ణ పాల్గొన్నారు.


వనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న క్రిస్టియన్లు


మూసారంబాగ్ బేతనియ చర్చిలో..

క్రీస్తు సందేశం.. ప్రేమ మార్గం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు • ప్రత్యక ప్రార్థనలతో కిక్కిరిసిన చర్చిలు • పేదలకు చీరలు, పండ్లు పంపిణీ


బీఎన్‌రెడ్డినగర్ ఎస్‌కేడీనగర్‌లోని లూథరన్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చర్చిలలో పాస్టర్లు, ముఖ్య ప్రసంగీకులు క్రీస్తు జననం, సందేశాన్ని వినిపించారు. ప్రత్యేక ప్రార్థనలు, గీతాలతో చర్చిలన్నీ సందడిగా మారాయి. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


కొత్తపేట మోహన్‌నగర్‌లోని సెయింట్ మాథ్యూస్ ఫుల్ గోస్పెల్ చర్చిలో దైవ సందేశం వినిపిస్తున్న పాస్టర్ దేవానంద్


వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చర్చి ప్రతినిధులు


దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో స్తుతి కీర్తనలు పాడుతున్న క్వాయర్ టీమ్


క్రిస్మస్ సందేశమిస్తున్న బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవరెండ్ బోద సాల్మన్


కేటీనగర్ చర్చిలో క్రిస్మస్ ఆరాధనలకు హాజరైన క్రైస్తవులు


సింగరేణి కాలనీ చర్చిలో క్రిస్మస్ కానుకలు అందజేసిన ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్


ఫెయిత్ బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేసిన పాస్టర్ భీముడు నాయక్

వైకుంఠ ఏకాదశి కానుకల లెక్కింపు

పహాడీషరీఫ్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులు రూ.1,25,251 కానుకలుగా సమర్పించారు. ఈ మేరకు సోమవారం ఆలయంలో భక్తులు రాయించిన చదివింపులను ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేష్ వాల్మీకి, ఈవో మురళీ కృష్ణల పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దేవాలయానికి ఈసారి వేల సంఖ్యలో భక్తులు రావడం హర్షణీయమన్నారు. ప్రస్తుతం కేవలం భక్తులు రాయించిన విరాళాలనే లెక్కించామని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హుండీ ఆదాయాన్ని కూడా త్వరలోనే లెక్కిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మశంకర్ గౌడ్, కృష్ణ నాయి, సహదేవ్, అశోక్ ముదిరాజ్, ప్రధాన అర్చకుడు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులు సమాజ సేవలో పాల్గొనాలి

రామంతాపూర్: రామంతాపూర్ వర్తక సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలు తమ లాభాల్లో కొంత భాగం సమాజంలో ఆపదలో ఉన్న అభాగ్యులను పేద విద్యార్థులను ఆదుకోవాలని సూచించారు. సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి సంబు పాండయ్య, సత్యనారాయణ, హరిబాబు, వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర ప్రభుత్వ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

రామంతాపూర్: తెలంగాణ గంగపుత్రుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రామంతాపూర్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ రచ్చ రఘు, ప్రధాన కార్యదర్శిగా మాడవేడి వినోద్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఆలయ శ్రీనివాసులు పాక వెంకట్ రాజన్న రాజ్యలక్ష్మి నిరూపమ శ్రీపతి ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన గంగపుత్ర రాష్ట్ర ఉద్యోగుల సంఘం సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అలరించిన భరత నాట్యం



ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సాహితి ఆజ్జరపు శిష్య బృందం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన అలరించింది. కళాకారులు తక్షక, శ్రీరెను, డామిత, గీతికా, ఆద్య, నివియన్షి, రేష్మి, రుత్వక, రేయాంశలు ప్రదర్శించారు.

అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్టు

ఉప్పల్: అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న స్థావరంపై మల్కాజిగిరి ఎస్‌వోటి పోలీసులు దాడి చేసి వారి వద్ద నుంచి గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. ఉప్పల్ గాంధీనగర్‌లో ఆటో డ్రైవింగ్ చేసే ఆనంద్ సింగ్(33) డ్రైవింగ్‌తో పాటు డొమెస్టిక్ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్ల లోకి ప్రమాదకరంగా జనవాసాల్లో గ్యాస్ నింపుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు స్థావరం పై దాడి చేసి అతని వద్ద నుంచి 8 చిన్నవి, రెండు పెద్ద గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని ఉప్పల్ పోలీసులకు కేసును అప్పగించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య సేవలను పరిశీలిస్తున్న మాధవీలత, ఫిరాసత్ అలీ బాక్రీ

చార్మినార్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విరించి ఆసుపత్రి చైర్ పర్సన్ మాధవీలత కోరారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ దారుషిఫాలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ఆమె ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. బీజేపీ నాయకులు పాండు యాదవ్, ఉమామహేందర్, షఫత్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

విద్యారంగ వ్యాప్తికి నిరంతర కృషి

అబిడ్స్: విద్యారంగ వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తానని అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ షజాన్ ఆంథోని పేర్కొన్నారు. విద్యారంగంలో కొన్ని సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్న బ్రదర్ షజాన్ ఆంథోనికి ఎమినెంట్ క్రిస్టియన్స్ ఉత్తమ విద్యారంగవేత్తగా అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రదర్ షజాన్ ఆంథోని మాట్లాడుతూ..విద్యార్థులకు బాల్యదశ నుంచే విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక, ఇతర రంగాల్లో కూడా రాణించే విధంగా నిరంతరం పాటుపడుతున్నట్లు తెలిపారు. సామాజిక సేవపై విద్యార్థులకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించడం ద్వారా పెద్ద అయిన తర్వాత వారిలో సామాజిక దృక్పథం వస్తుందని ఆయన అన్నారు. తమ లిటిల్‌ఫ్లవర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రపంచస్థాయిలో పలు రంగాల్లో అగ్రగామిగా ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: డీసీపీ సాయి చైతన్య



చాంద్రాయణగుట్ట: శారీరక ధృడత్వం కోసం క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య అన్నారు. అలియాబాద్ ఫూల్‌బాగ్ ప్లే గ్రౌండ్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన ×టైగర్ నరేంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3×ముగింపు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని..కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. బీజేపీ నాయకుడు ఉదయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొనగా..ఫూల్‌బాగ్ క్రికెట్ క్లబ్ విజేతగా నిలిచింది. విరాట్ క్రికెట్ క్లబ్ రన్నరఫ్‌గా నిలిచింది. విజేత జట్టుకు ఈ సందర్భంగా డీసీపీ ట్రోఫితో పాటు రూ.20 వేల నగదును, రన్నరఫ్ జట్టుకు రూ.8 వేల నగదు, ట్రోఫిని బీజేపీ కార్పొరేటర్లు ఆలే భాగ్యలక్ష్మి, ఎ.వినయ్ కుమార్‌తో కలిసి అందజేశారు. దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగీర్, గౌలిపురా మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, బీజేపీ నాయకులు ఉమామహేంద్ర, కొడీ మహేందర్, ప్రశాంత్, ధర్మతేజ పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి


విజయలక్ష్మి శర్మను సన్మానిస్తున్న నిర్వాహకులు

నాగోలు: ఘంటసాల గారితో కలిసి ఎన్నో భక్తి గీతాల కచేరీలు చేయడం తన పూర్వ జన్మ సుకృతం అని అలనాటి సుప్రసిద్ధ నేపథ్య గాయని విజయలక్ష్మిశర్మ అన్నారు. స్వరఝరి కల్చరల్ అసోసియేషన్, కొమర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ హాల్లో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 101 జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి స్వర నీరాజనం సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయలక్ష్మి శర్మ పాల్గొని మాట్లాడుతూ.. ఘంటసాల గాయనీ గాయకులందరినీ ఎంతో ప్రోత్సహించేవారన్నారు. స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ వారు ఘంటసాల పాడిన పాటలను భావితరాలకు అందించటానికి ఇప్పటి దాకా 93 కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ గాయకులు నూకల ప్రభాకర్, జ్ఞానకుమర్, సంగమేశ్వర రెడ్డి, వరప్రసాద్, పవన్ కుమార్, గంగాధర్, విజయలక్ష్మి, హిరన్‌బాల, సత్యశ్రీ, పావని, ఘంటసాల ఏక గళ గీతాలు, యుగళ గీతాలు పాడి ప్రేక్షకులకు వీనుల విందు చేశారు. కార్యక్రమంలో కొమర్రాజు జ్ఞాన కుమార్, తిమ్మారెడ్డి, యశ్వంత్ రావు, పరశురామ్, సంజీవ రాణీ, అషాలత, సీతారామరాజు పాల్గొన్నారు.

ముస్లిం శ్మశాన వాటికలను శుభ్రం చేయాలి

చార్మినార్: రాబోయే రెండు నెలల కాల వ్యవధిలో షబ్బే ఖదర్ ఉన్నందున వెంటనే ముస్లిం శ్మశాన వాటికలను శుభ్రం చేయలని ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన డబీర్‌పురాలోని బడే ఖబ్రస్తాన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. సాధ్యమైనంత వెంటనే జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు వెంటనే స్పందించి శ్మశాన వాటికలను శుభ్రం చేయించాలని కోరారు.

ఉచిత కంటి శిబిరం



కాప్రా: క్రిస్మస్ సందర్భంగా ప్రేమ ఐ కేర్ ఆధ్వర్యంలో సోమవారం ఏఎస్‌రావునగర్‌లో ఉచిత కంటి చికిత్స వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి దాదాపు 350 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు డాక్టర్ ఎం ఎస్.మిట్టా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం వార్షికోత్సవం

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మహేష్‌నగర్‌లో గల భాష్యం స్కూల్ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. గత రెండు రోజులుగా కొనసాగిన ఈ వార్షికోత్సవాల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. జోనల్ అధికారి మార్కెండేయులు పాల్గొన్నారు.

రామజన్మభూమి అక్షితల వితరణ


కార్యక్రమంలో పాల్గొన్న నర్సింహారెడ్డి


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

మన్సురాబాద్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో రామజన్మభూమి అక్షింతల వితరణ, కళశాల పూజ వైభవంగా జరిగింది. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ అక్షింతలను జనవరి 1 నుంచి 15 వరకు గడగడపకు పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

మూసారంబాగ్‌లో..

మలక్‌పేట: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం, దిల్‌సుఖ్‌నగర్ విభాగ్ ఆధ్వర్యంలో సోమవారం సలీంనగర్‌లో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతల ఊరేగింపు నిర్వహించారు. మూసారం బాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ నేతలు స్వామివారికి అక్షింతలకు స్వాగతం పలికారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. జనవరి 24న నిర్వహించనున్న ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అన్ని దేవాలయాల్లో ఉదయం 11 గంటల నుంచి భజన, నామ సంకీర్తన, సాయంత్రం ప్రతీ ఇంటి ముందు దీపాలు వెలిగించాలన్నారు. సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, మోహన్, దేవేందర్, శ్రీధర్‌రెడ్డి, రాముయాదవ్, లక్ష్మణ్ రావు, వరప్రసాద్, చందు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు విరాళం


ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రంధి కిషోర్

దిల్‌సుఖ్‌నగర్: సాయి అనురాగ్ కాలనీలోని కావ్య ఎవెన్యూకు చెందిన గ్రంధి కిషోర్ కుమారుడు విహాన్ ఆర్య ఉపనయనం సందర్భంగా సోమవారం ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ. ఎ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధి కిషోర్ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థి గృహం విద్యార్థులకు బిల్డింగ్ నిర్వహణ, క్లీనింగ్ చేయటంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ విజ్ఞప్తి మేరకు ఆక్యూమ్ క్లీనింగ్ మెషిన్ కోసం విరాళాన్ని ఉపయోగించాలని కమిటీని కోరారు.

రౌడీషీటర్ రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ జలేంధర్‌రెడ్డి, డీఐ వెంకట్

హస్తినాపురం: దారి దోపిడీలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్‌ను రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ దేవ జలేంధర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. కేపీహెచ్‌బీ కాలనీ అడ్డగుట్ట సొసైటీ ప్రాంతానికి చెందిన పీలా ఈశ్వర్ గణేశ్ ఈ నెల 1న రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం కొత్తగూడెం నుంచి తన ముగ్గురు మిత్రులు విశ్వకాంత్, సుజుత్, విష్ణుతో కలిసి తన కారులో నగరం వైపు వస్తుండగా పెద్ద అంబర్‌పేటకు వద్ద వెనుకాల వస్తున్న మరోకారు గణేశ్ కారుకు ఢీకొడుతూ వెళ్లిపోయింది. తన కారును ఢీకొట్టిన వెళ్లిన కారును గణేశ్ అనుసరిస్తూ వెళ్లగా వనస్థలిపురం హైకోర్టు కాలనీకి రాగానే ఇరువురు కారు డ్యామేజ్ గురించి చర్చిస్తున్నారు. అదే సమయంలో యాక్టివా పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు మీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పి ఆ ముగ్గిరిలో ఒకరు నా పేరు మంజునాథ్ అని వనస్థలిపురం ప్రాంతంలో రౌడీని అని గణేశ్‌ను ఎయిర్ గన్‌ను చూపించి వారి దగ్గర ఉన్న ఫోన్లు, డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. వారు ఇవ్వమని చెప్పేసరికి ఆ ముగ్గురు వారిపై దాడి చేసి ఐఫోన్, విలువైన నైక్‌షూష్ లాక్కున్నారు. గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న రౌడీషీటర్ పోతనబోయిన మంజునాథ్‌ను సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో డీఐ వెంకట్, ఎస్‌ఐ పరమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి


వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి


స్వెటర్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ఎల్‌బీనగర్: భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఝాన్సీలక్ష్మీబాయి యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లోని విజేతలకు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, కొత్త రవీందర్ రెడ్డి, కొంతం నవకిషోర్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు కొట్రా రవిశంకర్, నాయకులు నూతి శ్రీనివాస్, అంజన్‌కుమార్ గౌడ్, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, విషువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రావు, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మన్సురాబాద్‌లో వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి నివాళి అర్పించారు.

మూసారంబాగ్‌లో..

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కొత్తకాపు రవీందర్‌రెడ్డి హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. దేవేందర్, సురేందర్, కొప్పుల దినేష్, లక్ష్మారెడ్డి, రాముయాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సైదాబాద్ రెడ్డిబస్తీలో..

సైదాబాద్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి సేవలు చిరస్మరణీయమని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని సైదాబాద్ రెడ్డిబస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం సైదాబాద్ ప్రభుత్వ బధిరుల పాఠశాల, బీ-బ్లాక్స్‌లోని అంధ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌చందర్జీ, రవీందర్‌రెడ్డి, వినోద్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు..

దిల్‌సుఖ్‌నగర్: అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వాజ్‌పేయి చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. పలుచోట్ల వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరలు, అనాథ విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు.

బియ్యం పంపిణీ..

చంచల్‌గూడ: బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్ ఆధ్వర్యంలో కుర్మగూడలోని పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల కన్నా వాజ్‌పేయి దేశ భద్రత, ప్రజల రక్షణకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారన్నారు. వెంకట్‌రెడ్డి, సుభాష్‌చందర్‌జీ, రవీందర్‌రెడ్డి, దేవరాజు, కడారి రాము పాల్గొన్నారు.